జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :94 పేజీలు 8 వెల : 5 బుధవారం 24 డిసెంబర్ 2025







## అక్రమవసలదారులకు ట్రంప్ గాలం

స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా

విమాన ప్రయాణం కూడా ఉచితమే




# అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ

టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు

అమరావతి: ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు.

సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



2లో..

## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

పీపీపీ విధానంపై మరోమారు

మంత్రి స్పష్టీకరణ

సిద్ధార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్



2లో..

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు

దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట

తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం

చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం

టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

# పవన్ ఎవరిని బెదరించలనుకుంటున్నారు?

**మెడికల్ కాలేజీల దోపిడీ కనిపించడం లేదా**

**మండిపడ్డ మాజీమంత్రి పవన్ కళ్యాణ్**



గుంటూరు: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రవర్తనపై వ్యంగ్యంగా స్పందిస్తూ, ఆయనది ఓపెనింగ్‌లో ఓవర్ యాక్షన్, ఇంటర్వెల్‌లో డల్, చివరిలో కన్ఫ్యూజన్ అంటూ విమర్శించారు. పవన్ కల్యాణ్‌లో ఎవరినో బెదిరించాలనే భావన కనిపిస్తోందని అంబటి ఆరోపించారు. పవన్‌ను ఎవరైనా విమర్శించారా? లేక వైసీపీపై ఎందుకు దూషణలు చేస్తున్నారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చి వారి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు అంబటి. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించిందని తెలిపారు. మెడికల్ కాలేజీల స్కాంలో బాగస్వామ్యం ఉంటే జైలుకు పంపుతామని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేశారని అంబటి గుర్తు చేశారు. ఈ స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో పదిహేను ఏళ్లు కలిసి ఉంటామని పవన్ కల్యాణ్ చెప్పడాన్ని అంబటి తప్పుబట్టారు. ప్రపంచంలో ఇంతకాలం ఒప్పందాలు రాసుకునే రాజకీయ పార్టీలు ఉండవని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఆగలేదని, అందులో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వాటాలు వస్తున్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు.



2లో..

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

అర్ధరాత్రి వరకు మీటింగ్‌లు..సమీక్షలు

సిఎం రేవంత్‌కు సచివాలయ వాస్తు భయం

అందుకే సచివాలయానికి రావడం లేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్: ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల

మిగతా 2లో

ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



2లో..

## కెసిఆర్ ధోరణి మార్చుకో

తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు

అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి



2లో..

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి

రెండురోజుల్లో యాప్ ద్వారా

60,510 బస్తాలు కొనుగోలు

త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి




నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం

ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం

నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్

2లో..

కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు

నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

హైదరాబాద్: కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

## వారణాసిలో అద్భుతమైన జర్నీ

**నటిస్తున్నందుకు గర్వంగా ఉందన్న ప్రకాశ్ రాజ్**

హైదరాబాద్: మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ 'వారణాసి' షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీలో విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందుకు సంబంధించిన అప్‌డేట్‌ను ఆయన స్వయంగా పంచుకున్నారు. ఇందులో నటిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. వారణాసి' అద్భుతమైన షెడ్యూల్ ముగిసింది. నాలో నటుడి ఆకలిని తీర్చింది. ఎస్.ఎస్.రాజమౌళి, మహేశ్‌బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రాలకు థ్యాంక్స్. మీతో పనిచేయడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. తర్వాతి షెడ్యూల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాఅని పేర్కొన్నారు. గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో ప్రకాశ్‌రాజ్ కనిపించారు. ఇక మహేశ్‌బాబుతో ఆయనది హిట్ కాంబినేషన్. 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకూ వీరిద్దరూ కలిసి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారు. వారణాసి'లో మహేశ్‌బాబు తండ్రి పాత్రలో ప్రకాశ్‌రాజ్ కనిపిస్తారని టాలీవుడ్ టాక్. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా లేదు. ఏడాది కాలంగా ఈ మూవీ షూటింగ్ జరుగుతోందని దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల వెల్లడించారు. మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ జరుగుతుందని హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్‌తో అన్నారు. మరోవైపు టైటిల్‌తో పాటు, ఈ చిత్ర కథా నేపథ్యాన్ని తెలిపేలా విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులు

వాషింగ్టన్: విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులకు అమెరికా ఇప్పటికే సిద్ధమైంది. దీనికి సంబంధించి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా.. ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం.. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే.. ఇకపై అధిక వేతనం కలిగిన ఉద్యోగులకు హెచ్-1బీ వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది. ఫెడరల్ నిబంధనల మార్పుల పక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు.

# కెసిఆర్ ధోరణి మార్చుకో



ఖమ్మం: తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.
గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి



నల్లగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు.నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు.
కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు

## కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం

నల్లగొండ: కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేరయ్యి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్దాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖఖీ) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు.

## బంగారం వెండి ధరలు మరంత దూకుడు

**భారీగా పెరిగిన ధరలు**

హైదరాబాద్: పసిడి ధరల పరుగు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. రోజురోజుకూ పెరగడమే తప్ప తగ్గడం జరగడం లేదు. దేశీయంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒక్కరోజులోనే రూ.2,650 మేర పెరిగి రూ.1,40,850కు చేరింది. సోమవారం 99.9 స్వచ్ఛత కలిగిన పసిడి రూ.1,38,200గా ఉంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల ధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900 పెరిగింది. 2024 డిసెంబర్ 31న 10 గ్రాముల పసిడి రూ.78,950గా ఉండగా.. నేడు 78 శాతం పెరిగి రూ.1.50 లక్షల దిశగా దూసుకెళ్తోంది.మరోవైపు వెండి కూడా సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. దిల్లీలో కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.2,750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలో వెండి దాదాపు రూ.1,27,550 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి కిలో వెండి ధర రూ.89,700గా ఉంది. అంటే దాదాపు 142.2 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 4,500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదే స్థాయిలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి సైతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు తొలిసారి 70 డాలర్ల మార్కు దాటింది.వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. దీనికి భౌగోళిక అనిశ్చితులు కూడా తోడయ్యాయని పేర్కొన్నారు.

## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

విజయవాడ: విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్ధార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

హైదరాబాద్:వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు.ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు.వైకుంఠ ద్వార దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే కారణంగా చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, డిఫెన్స్ వంటి ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని చెప్పారు.శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

# తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌కు జిల్లా కలెక్టర్ ప్రశంసాపత్రం



**మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**కారంపూడి, ఉదయం న్యూస్, డిసెంబర్ 23 :**

పల్నాడు జిల్లా లోని కారంపూడి మండలంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించి, సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి అందించిన సందర్భంగా తహసీల్దార్ ఆర్. వెంకటేశ్వర్లు నాయక్‌కు జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్ల మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా రక్తదాన శిబిరాల నిర్వహణ ఎంతో అవసరమని, రెవెన్యూ శాఖ అధికారులు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.

రక్తదాన శిబిరం నిర్వహణలో రెవెన్యూ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక యువకులు విశేషంగా సహకరించారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా రక్తదానంపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని పలువురు ప్రశంసించారు.

## పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమంలో

**నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు అందజేసిన కదిరికోట శాలేమ్ తెలుగుదేశం పార్టీ నాయకులు టౌన్ బ్యాంకు డైరెక్టర్ అధ్యక్షులు సింగనేటి నరసన్న**




**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో కదిరికోట శాలేమ్ సింగనేటి నరసన్న సామాజిక సేవా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రిస్మస్ శుభ సందర్భంలో అనాధలు దిక్కులేని వారు వృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు బియ్యము బ్యాళ్ళు మంచి నూనె మొదలగునవి అందజేశారు

క్రీస్తు చూపిన మార్గంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న మాటలు గుర్తు చేసుకుంటూ మన దగ్గర ఉన్నది కొంత సహాయం బీదలకు దిక్కులేని వారికి విధవరాలుకు సహాయం అందించినప్పుడే ఈ లోకమాలీన్యము తనకు అంటకుండా తన్నుతాను కాపాడుకుంటాడని చెప్పిన ఈ గొప్ప మాటను బట్టి ఎంతోమంది క్రైస్తవ మిషనరీలు ఈ భారత దేశంలో విద్యా వైద్యం న్యాయం అందించారని గుర్తు చేసుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూలే అంబేడ్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు జెపి నాగప్ప, అశోక్ చక్రవర్తి,పూజారి మోహన్,రామాంజనేయులు,విల్సన్ తదితరులు పాల్గొన్నారు

## నీలకంఠేశ్వర స్వామిని దర్శించుకున మాజీ ఎంపీ బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో పులకరించింది. అనంతరం జనవరి 5వ తేదీన ఘనంగా జరగబోయే శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా జాతర రథోత్సవాన్ని పురస్కరించుకుని రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ మహోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడాలని, ఎమ్మిగనూరు ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసమృద్ధులు కలగాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యకర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బండ శివ నీలకంఠ, నందవరం మండల డాక్టర్ విభాగ అధ్యక్షులు నరహరి రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయరాజు, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గురువ మా భాష, జెరుబండి రఘువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర మాజీ కౌన్సిలర్ మల్లీ, దైవంనిన్నే నాగరాజు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ బజారి, మిట్ట సోమాపురం నరసింహులు, కోటేకల్ పాపన్న, ఇబ్రహీం, తిమ్మాపురం వీరాంజనేయులు, బనవాసి ఫారం రాజ్ కుమార్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి,రవి కుమార్, బండారి యోహాను, బండారి అనూక్, కదిరికోట ప్రేమ్ సాగర్, బండారి చక్రవర్తి, నెరడుప్పల బూత్ అధ్యక్షులు ఉసేనప్ప, పట్టణ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరవలి రంగనాథ స్వామిని దర్శించుకున్న నీతి అయోగ్ సెంట్రల్ కమిటీ సభ్యులు

**మద్దికేర:ఉదయం న్యూస్:**



మద్దికేర మండల పరిధిలోని పెరవలి గ్రామం నందు వెలసిన శ్రీ భూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీ రంగనాథ స్వామిను నీతి అయోగ్ సెంట్రల్ కమిటీ సభ్యులు ఢిల్లీ ఐఓఎఫ్ఎస్ డైరెక్టర్ బంగారు రాజు మంగళవారం రోజున స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయానికి విచ్చేసిన అధికారులకు పాలకవర్గ సభ్యులు,అర్చకులు దేవస్థానం ముఖద్వారం నుండి పూర్ణకుంభంతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రంగనాథ స్వామి యొక్క తీర్థ ప్రసాదాలను వారికి అర్చకులు అందజేశారు. అదేవిధంగా విచ్చేసిన మండల అధికారులకు కూడా ఆలయ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రామచంద్ర రెడ్డి, తహసిల్దార్ గుండాల నాయక్, ఎంపీడీవో కొండయ్య,గ్రామ సర్పంచ్ మల్లికార్జున,పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఆలయ పాలక మండల అధ్యక్షులు పారా రవి కుమార్,పాలక మండలి సభ్యులు,ఆలయ సిబ్బంది రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అరవింద బాబును కలిసిన జాన్ సైదా

**నరసరావుపేట, ఉదయం న్యూస్, డిసెంబర్ 23 :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జానీ సైదా నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ, గత వైసిపి అరాచక పాలనలో తెలుగుదేశం పార్టీ కోసం జానీ పడిన కష్టాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించటం సంతోషాన్నిచ్చిందని అన్నారు. పల్నాడు జిల్లాలో ఉన్న ఎంపీ తో పాటు అందరూ ఎమ్మెల్యేలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. షేక్ జానీ కి మా అందరి సహకారం ఉంటుందని, ఒక సోదరుడిగా భావించి తన ఆశీస్సులు ఎప్పటికీ ఉంటాయని అరవింద్ బాబు వ్యాఖ్యానించారు.

# స్మశానం భూమి కబ్జా చేసి విక్రించారంటూ వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంటు మాజీ అధ్యక్షురాలు పుట్టా రేణుక ఆరోపణలు ఆ వాస్తవని తెలిపారు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుమారుడు రాష్ట్ర కార్యదర్శి శ్రీ కే.ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు పట్టణంలో స్మశాన భూమి కబ్జా చేసి విక్రయించారంటూ వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, ఆమె భర్త బుట్టా శివ నీలకంఠలు చేసిన ఆరోపణలు అవాస్తవం వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము అని,వారు ఆరోపణలు చేసిన సర్వే నంబర్ భూమిపై సమగ్రంగా వివరణ గా పట్టణంలో సర్వే నంబర్ 171ని 1996 సంవత్సరంలో సబ్ డివిజన్ చేయడం జరిగింది1996 సంవత్సరంలో 2.87 ఎకరాలను సబ్ డివిజన్ చేశారు. అందులో సర్వే నెంబర్ 171/%ూ, 171/దీ% సబ్ డివిజన్ చేయడం జరిగింది. 171/%దీ% లో 72 సెంట్లు స్మశాన వాటికకు, 33 సెంట్లు విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి, 72 సెంట్లలో సీతారామాంజనేయ దేవాలయం తో పాటు వికలాంగులకు, మరో గుడి నిర్మాణం చేపట్టడం జరిగింది. అదేవిధంగా. మైనారిటీ కాలనీ కాలనీకి వెళ్లేందుకుగాను 42 సెంట్లు కేటాయించడం జరిగిందిసర్వే నంబర్ 171/%ూ% లో ఉన్న 66 సెంట్లు గడిగే గంగమ్మ %ఱ/శీ% ఏకాంబరప్ప 1996వ సంవత్సరంలో కొనుగోలు చేశారు


ఆమె 66 సెంట్లు తన కుమారుడైన రామలింగప్పకు వ్రాసి ఇవ్వడం జరిగింది. ఆయనకు ఉన్న ముగ్గురు కుమారులు కే రమేష్, కే నాగేష్, కే శంకర్లు తండ్రి ద్వారా వచ్చిన ఆస్తిని విక్రయించుకున్నారుఅందులో 50 సెంట్ల భూమిని 2/08/2016లో మహమ్మద్ అబ్దుల్ రవుఫ్ అనే వ్యక్తికి విక్రయించారు. ఆ భూమికి సంబంధించి ఆయన పట్టాదార్ పాస్ బుక్ చేయించుకోవడంతో పాటు నాడే ఆన్లైన్లో ఎక్కించుకోవడం జరిగిందిఅదేవిధంగా మిగిలిన 16 సెంట్ల భూమిని కుమ్మరి వెంకటేష్, మాల నరసన్న లకు 30/09/2020 సంవత్సరంలో రామలింగప్ప కుమారులు విక్రయించారు

అయితే మహమ్మద్ అబ్దుల్ రవు ఫ్ కొన్న భూమి 50 సెంట్లు 16/ 3/ 2021న ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కబీర్ కు జి.పి చేసి విక్రయించడం జరిగింది. కబీర్ నుండి 50 సెంట్ల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి మునగాల సుధాకర్ రెడ్డి 20/9 /2021 న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందిమునగాల సుధాకర్ రెడ్డి నుండి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారికి 14/ 9/ 2023న 25 సెంట్ల భూమిని మాత్రమే కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. అదేవిధంగా కుమ్మరి వెంకటేష్, మాల నరసన్నల నుండి ఒక్కొక్కరు 6.50 సెంట్ల భూమిని 16.2.202న కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు

ఈ విధంగా ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు 25 సెంట్లు భూమిని మరియు 6.50 సెంట్ల భూమిని కొనుగోలు ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందే కానీ ఎవరిని బెదిరించి కానీ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం కానీ ఆక్రమణ కానీ చేయలేదుమొత్తం 31.50 సెంట్ల భూమిని భూ యజమానుల నుండే కొనుగోలు చేశామే, కానీ స్మశాన వాటిక భూమిని మాత్రం కబ్జా చేయలేదు ఆ అవసరం మాకు లేనే లేదు అని మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి గారి తనయుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు మీడియా సమక్షంలో తెలిపారులిఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్లకు పుట్టగతులు ఉండవని ఘాటుగా సమాధానమిచ్చారు

## మల్లెల గ్రూప్స్ మరియు విప్రబాంధవ సంఘం ఆధ్వర్యంలో మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థుల వారి చేతులమీదుగా కర్ణాటక కు చెందిన శ్రీనివాస కళ్యాణ సేవా సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



మంత్రాలయంలోని శ్రీ శ్రీ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారి మఠం నందు మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు విప్రబాంధవ సంఘ నాయకులు శ్రీ గురు రాజారావు అధ్యక్షతన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థుల వారి చేతుల మీదుగా కర్ణాటక కు చెందిన శ్రీనివాస కళ్యాణం సేవా సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించి,ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్రతీర్థుల వారు మాట్లాడుతూ ప్రభువు శ్రీ శ్రీ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారి ఆశీస్సులతో గత 15 సంవత్సరాలు నుండి మంత్రాలయం మఠంలో మల్లెల గ్రూప్స్ మరియు విప్రబాంధవ సంఘం వారు కర్ణాటకకు చెందిన శ్రీనివాస కళ్యాణ సేవా సమితి క్యాలెండర్లును మా పెద్దల ద్వారా మొదలుకొని మా వరకు కూడా మా చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషదాయకం.

అదేవిధంగా ఈ ప్రాంతంలో మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు గారి మానవత్వంతో కూడిన సేవలు చాలా అభినందనీయం. ఈ ప్రాంతంలో వరదల సమయంలో కూడా డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజుగారు చేసినటువంటి సేవలు మరువలేనివి, అంతేకాదు బ్రాహ్మణ సంఘాలకు రాజుగారు చాలా దగ్గర వ్యక్తి అని,విప్రభంధవ సంఘంలో ఒక సభ్యుడిగా ఉండడం కూడా చాలా అభినందించదగ్గ విషయమని, కుల మత ప్రాంతమని బేధం లేకుండా అందరి పట్ల ప్రేమానురాగాలు చూపించగల మనసు గలవాడని కొనియాడుతూ, ప్రభువులు శ్రీశ్రీశ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారి కృప ఆశీస్సులు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు గారికి వారి కుటుంబానికి నిండుగా ఉండు లాగున,రాజు గారి యొక్క సేవలు మరింత భవిష్యత్తులో పెరుగు లాగున ,ఆశీర్వాద వచనాలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తు,బాలు,సతీష్,సుమంత్ మొదలగువారు పాల్గొన్నారు.

## టీడీపీ నూతన జిల్లా అధ్యక్షురాలిని కలిసిన మండల నాయకులు.

**హొళగుంద, ఉదయం న్యూస్:**



నూతన జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన వాల్మీకి ముద్దుబిడ్డ గుడి కృష్ణమ్మను ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎన్ సీ శివ ప్రకాష్,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పంపాపతి,సీనియర్ నాయకులు ఎర్రి స్వామి,దిడ్డి వెంకటేష్,కృష్ణయ్య తదితరులు మంగళవారం శాలువ బొకే అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడిసె కృష్ణమ్మ సేవలను గుర్తించి కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా పదవి ఇచ్చినందుకు ఆలూరు తాలూక మరియు హొళగుంద మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాదకద్రవ్యాలపై నందికొట్కూరు,ఆళ్లగడ్డ పట్టణంలో అవగాహన సదస్సులు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నంద్యాల జిల్లాలో డ్రగ్స్ మరియు గంజాయి,నిషేదిత మాదకద్రవ్యాలపై పజలకు అవగాహన కల్పించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరన్ ఆదేశాలమేరకు నందికొట్కూరు, ఆళ్లగడ్డ పట్టణంలో అవగాహన సదస్సులు మరియు ర్యాలీ నిర్వహిస్తు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయా పట్టణంలో గల పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. సుమారు 1,500 మంది విద్యార్థులు నందికొట్కూరు పటేల్ సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా "డ్రగ్ వద్దు బ్రో" అనే నినాదాలతో మరియు మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలను ఈగల్ ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు, అనంతరం పటేల్ సెంటర్ వద్ద విద్యార్థులతో మరియు పుర ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఆళ్లగడ్డ పట్టణ కేంద్రంలోని కె.వి సుబ్బారెడ్డి కళాశాల నందు ఆళ్లగడ్డ టౌన్ ఇన్స్పెక్టర్ యుగంధర్ బాబు గారి ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు గంజాయి వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ సంధర్భంగా పోలీసు అదికారులు మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, సామాజిక-మానసిక-శారీరక సమస్యలు తెచ్చిపెడతాయని తెలియజేశారు.

## ఆదర్శ రైతుకు ఘన సన్మానం...

**తిరుపతి, డిసెంబర్ 23, ఉదయం న్యూస్ ప్రతినిధి**



భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిని పురస్కరించుకుని, తిరుపతిలోని రాస్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం 'కిసాన్ సమ్మాన్ దివస్ – 2025' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలోని ఉత్తమ రైతులకు పురస్కారాలను అందజేశారు. పట్టు సాగులో రికార్డు దిగుబడులు..చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, గుత్తివారిపల్లి గ్రామానికి చెందిన శ్రీ చంగల్ రాయుడు అనే రైతు పట్టు పురుగుల పెంపకం మరియు మల్బరీ సాగులో విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికయ్యారు. చంగల్ రాయుడు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచనలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, మల్బరీ సాగులో అత్యధిక దిగుబడులు సాధించారు. ఆయన తన క్షేత్రంలో పాటిస్తున్న శాస్త్రీయ పద్ధతుల వల్ల నాణ్యమైన పట్టు గూళ్ల ఉత్పత్తిని సాధించి, ఇతర రైతులకు ఆదర్శంగా నిలిచారు. పది మందికి స్ఫూర్తిప్రదాత...

చంగల్ రాయుడు విజయాన్ని చూసి స్ఫూర్తి పొందిన అదే ప్రాంతానికి చెందిన 10 మందికి పైగా రైతులు, ఆయన అనుసరిస్తున్న నూతన సాగు పద్ధతులను మరియు సాంకేతికతలను తమ పొలాల్లో కూడా అమలు చేయడం విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం లాభసాటిగా మార్చవచ్చని ఆయన నిరూపించారని రాస్ ప్రతినిధులు కొనియాడారు.

రైతుకు ఘన సన్మానం...

ఈ కార్యక్రమంలో రాస్ సంస్థ ప్రతినిధులు మరియు కేవీకే శాస్త్రవేత్తలు సోమశేఖర్ ని శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ. గుత్తి వారి పల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి చంగల్ రాయుడు వంటి రైతులు ఆధునిక పద్ధతులను పాటిస్తూ తోటి రైతులకు మార్గదర్శకంగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు.

?ఈ కార్యక్రమంలో రాస్ సంస్థ బాధ్యులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వివిధ మండలాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు అభివృద్ధి ఆదోని జిల్లా తోనే సాధ్యం

**14 వ రోజు రిలే నిరహార దీక్షలకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వై ధరణిధర్ రెడ్డి సంఘీభావం**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ০**



ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు 14వ రోజున సంపూర్ణ మద్దతు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు వై ధరణిధర్ రెడ్డి, దీక్షలో కూర్చున్న విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు శేఖర్, అఫ్రిది,గణేష్, సత్యారెడ్డి ఉదయ్ , కాజా , మహేంద్ర , రఘు, కృష్ణ , ఎల్లప్ప , బతకన్న లకు పూలమాలలు వేసి ఆదోని జిల్లాకు తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతం అయినటువంటి ఆదోని ని జిల్లాగా ప్రకటిస్తే మన ఎమ్మిగనూరు నియోజకవర్గం కూడా అన్ని రకాలుగా ముందంజలో అభివృద్ధి లో ఉంటుందని మనకు కూడా ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉన్నాయని ఆదోని జిల్లా అయితే మన ఎమ్మిగనూరు కూడా అభివృద్ధి జరుగుతుందని , మరియు కొంతమంది ఎమ్మిగనూరులో భూములు ఉన్నాయని అంటున్నారు కానీ ఇక్కడ ఇలాంటి అభివృద్ధి లేదు మన కర్నూలు జిల్లా ఏర్పడినప్పుడు ఆదోని డివిజన్ ఏర్పడిందని అప్పటినుండి ఏదైనా కార్యకలాపాలు మనకు అందుబాటులో ఉన్నాయంటే అది ఆదోని నుండి మనం కొన్ని పనులు చేసుకుంటున్నామని, మన పూర్వీకులు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఎలాంటి అభివృద్ధి ఏ నాయకుడు చేయలేదని కావున ఆదోని సబ్ డివిజన్ గా ఇప్పుడు ఉంది కాబట్టి ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని వారు అంటున్నారు అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి మనకు ఆదోని జిల్లా ఏర్పాటు అయితే ఎమ్మిగనూరు మంత్రాలయం పత్తికొండ ఆలూరు ప్రాంతాలు కూడా ఆదోని జిల్లాతో అభివృద్ధి జరిగి విద్యా, వైద్యం ,తాగు ,తాగునీరు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు , ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి అవకాశాలు వస్తాయని కావున ఆదోని జిల్లాకు తన సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నానాని దానితోపాటు ఎమ్మిగనూరు అభివృద్ధిని కూడా కోరుకుంటున్నాను అని ఆయన చెప్పడం జరిగింది , ఈ కార్యక్రమంలో యూసోపు ,సత్తన్న ,విష్ణు ,అనిల్ రఘురాం, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ పోలీసులకు సైబర్ నేరాలు, డిజిటల్ చెల్లింపులపై ఆర్బీఐ అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**





నకిలీ నోట్ల గుర్తింపు, డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై పోలీసులకు శిక్షణ.రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్బీఐ, ఆధ్వర్యంలో మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర హాలు నందు ఈ-బిఏటి ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవేర్నెస్ మరియు ట్రైనింగ్, కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ చెల్లింపులు, సైబర్ మోసాలు మరియు నకిలీ నోట్ల గుర్తింపుపై పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది.

?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేరగాళ్లు అవలంబిస్తున్న కొత్త కొత్త పద్ధతుల పట్ల పోలీసు అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే బాధితులకు త్వరితగతిన న్యాయం చేయగలమని సూచించారు.

ఈ సదస్సులో క్రింది అంశాలపై కూలంకషంగా వివరించారు.

?సైబర్ మోసాలు: ఇటీవల సంచలనం సృష్టిస్తున్న డిజిటల్ అరెస్ట్, లాటరీ స్కామ్‌లు మరియు అనుమానాస్పద లింక్‌ల ద్వారా జరుగుతున్న నేరాలు.

సురక్షిత లావాదేవీలు: యూపీఐ, ఎన్ఇఎఫ్ టి,ఆర్ టి జిఎస్ మరియు ఎల్ ఎంపిఎస్ వంటి సేవలను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా యూపీఐ పిన్ భద్రత గురించి వివరించారు.

?నకిలీ నోట్ల గుర్తింపు: అసలు నోట్లకు, నకిలీ నోట్లకు ఫేక్ కరెన్సీ, మధ్య ఉండే తేడాలను ఎలా గుర్తించాలి మరియు నోట్ రీఫండ్ నియమాల గురించి అవగాహన కల్పించారు.

?ఫిర్యాదుల విధానం: డిజిటల్ లావాదేవీల్లో పొరపాట్లు జరిగినప్పుడు లేదా మోసపోయినప్పుడు ఏ విధంగా ఫిర్యాదు చేయాలి, ఆర్బీఐ అంబుడ్స్‌మన్ సేవలను ఎలా పొందాలి అనే విషయాలను వివరించారు.

?నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ప్రయోజనాలు మరియు సైబర్ భద్రతా చిట్కాలను పోలీసు సిబ్బందికి ప్రాక్టికల్‌గా వివరించారు.

?ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్, వెంకటరమణ,
ఆర్బీఐ అధికారులు, ఆర్బీఐ ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ మేనేజర్ సత్యజిత్ ఘోష్, మేనేజర్ ఖాదర్ హుస్సేన్, వెంకటరమణ, కమీషనరేటుకు చెందిన ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంరోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని అన్నారు. పాఠశాల బస్సులపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ అతికించాలని సూచించారు.

జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని సూచించారు. తిమ్మాపూర్ లోని సారథి ట్రాఫిక్ అవగాహన పార్కును విద్యార్థులు సందర్శించేలా చూడాలని తెలిపారు. విభిన్న కార్యక్రమాల ద్వారా రోడ్డు అవగాహన మాస ఉత్సవాలు ఏర్పాటు చేయాలని అన్నారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. గత సంవత్సరం కాలంలో ప్రమాదాలు, మరణించిన వారి సంఖ్య తదితర వివరాలు వెల్లడించారు. కరీంనగర్- జగిత్యాల రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళల్లో దారి కనిపించక చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సంభవిత అధికారులు ఈ మార్గంలో వాహనదారులకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని సూచించారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## అసెంబ్లీకి వెళ్లకపోతే రేవంత్‌కు కేసీఆర్ చిక్కినట్లే.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం, డీపీఆర్ వెనక్కి, 40 టీఎంసీల లేఖ..ఇలా చాలా అంశాలను కేసీఆర్ రాజకీయ అంశాలుగా మార్చారు. ఇవన్నీ కాంగ్రెస్ పార్టీపై వేసిన రాళ్లే. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వాటిని ఎదుర్కోవడానికి రెడీ అయింది. ఆయనకు కౌంటర్ గా పెట్టిన ప్రెస్‌మీట్‌లు, చిట్‌చాట్‌లు అన్నీ రాజకీయం. కానీ అసెంబ్లీలో చర్చించి. అసలు తప్పెవరిదో తేల్చడం మాత్రం. ప్రజలతో ముడిపడిన రాజకీయం. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇదే అంశంపై సవాల్ చేశారు. జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడుతున్నారు. కేసీఆర్ వచ్చి చెప్పుకోవాల్సింది చెప్పుకోవచ్చని సవాల్ చేశారు. కేసీఆర్ వచ్చినా రాకపోయినా రేవంత్ తన గేమ్ ఆడతారు. బీఆర్ఎస్ నేతలు బయట ఎన్ని కబుర్లు చెప్పినా అవి వ్యాలిడ్ అయ్యే అవకాశాలు ఉండవు.

చిచ్చు రాజేసింది కేసీఆరే:నీళ్లను నిప్పులుగా మార్చి రాజకీయంగా పండగ చేసుకుందామని కేసీఆర్ రెండేళ్ల తర్వాత తన పాత ఆయుధంతో బరిలోకి వచ్చారు. ఆయన ఇప్పుడు దాన్ని పట్టుకుని నిలబడి కొట్లాడాల్సిందే. ఎందుకంటే ఆయన చిచ్చు పెట్టేశారు. ఇప్పుడు దానికి ఎవరు కారణం..ఎవరి వల్ల నష్టం, ఎవరు నిర్లక్ష్యం చేశారు అన్నది రెండు పార్టీలు తేల్చుకోవాలి. ఇంకా చెప్పాలంటే కేసీఆర్, రేవంతే తేల్చుకోవాలి. ఇప్పుడు కేసీఆర్ తాను చెప్పాలనుకున్నది మైక్ ముందు మాత్రమే చెబుతాను. అసెంబ్లీకి మాత్రం రాను అంటే ప్రజలు కూడా వ్యతిరేకంగా స్పందిస్తారు. ఎందుకంటే ఈ అంశంపై ఆరోపణలు చేసింది కేసీఆర్. వాటిని అసెంబ్లీలో ప్రజల ముందు పెట్టాల్సింది కూడా ఆయనే. నిజమని నిరూపించాల్సింది కూడా ఆయనే..

అసెంబ్లీకి రాకపోతే రేవంత్ కు అడ్వాంటేజ్!

కేసీఆర్ అసెంబ్లీకి హాజరుపై స్పష్టత లేదు. ప్రెస్మీట్ తర్వాత ఓ జర్నలిస్టు అసెంబ్లీకి వెళ్తారా అని అడిగితే..థ్యాంక్యూ అని చెప్పి వెళ్లిపోయారు. నిజంగా అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎదుర్కొంటా తోలు వలుస్తా అని ఆయన చెప్పినట్లయితే ఓ రేంజ్ పోరాటాన్ని అందరూ ఎక్స్ పెక్ట్ చేసేవారు. కానీ అసెంబ్లీకి వచ్చేందుకు ఆయన సుముఖంగా లేరని మాత్రం ఆ ఎక్స్ ప్రెషన్ తో అర్థమైపోతుంది. నిజంగా ఆయన అసెంబ్లీకి రాకపోతే రేవంత్ రెడ్డి వన్ సైడ్ బ్యాటింగ్ చేస్తారు. కేటీఆర్, హరీష్ సభలో ఉన్నప్పటికీ..కేసీఆర్ ప్రతిపక్ష నేత. పదేళ్లు సీఎంగా ఉన్నారు. ఆయన చెబితేనే విలువ ఉంటుంది. లేకపోతే రేవంత్ చెప్పే మాటలే ప్రజల్లోకి వెళ్తున్నాయి. సోషల్ మీడియాలో,బయట ఎంత ప్రచారం చేసుకున్నా అవేమీ వ్యాలీడ్ అవ్వవు.

బహిరంగసభలు పెట్టగలరా?. అసెంబ్లీకి సరిపోతాయా?

పదిహేను రోజుల్లో మూడూ బహిరంగసభలు పెడతానని కేసీఆర్ ప్రకటించారు. తాను కూడా వెళ్తానన్నారు. అదే సమయంలో అసెంబ్లీ జరుగుతుంది. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లకుండా, అసెంబ్లీలో రేవంత్ మాట్లాడేదానికి బహిరంగసభల్లో కౌంటర్ ఇస్తానని చెప్పడం చట్టసభల్ని అవమానించడమే అవుతుంది. అంటే ప్రజల్ని అవమానించడమే అవుతుంది.

# బీజేపీపై వైసీపీ, బీఆర్ఎస్ డైరక్ట్ వార్..?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్, వైసీపీ అధినేత జగన్ ఇటీవల కొన్ని ప్రత్యేకమైన సిగ్నల్స్ పంపుతున్నారు. తాము బీజేపీకి వ్యతిరేకంగా భారీ యుద్ధం చేసేందుకు రెడీ అన్నట్లుగా వారు సంకేతాలు ఇస్తున్నారు. జగన్ ఎప్పుడు లేని విధంగా ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలపై అవినీతి ఆరోపణలు చేస్తూండటం, కేసీఆర్ నేరుగా ప్రెస్‌మీట్‌లో మోడీ వచ్చాకే తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతోందన్నట్లుగా మాట్లడుతూండటంతో ఏదో జరుగుతోందన్న అభిప్రాయం బలపడుతోంది. వీరిద్దరు ఇతర కూటముల్లోకి వెళ్లలేరు. కానీ కలసి రాజకీయాలు చేస్తే బలంగా ఉంటామని మాత్రం నమ్ముతున్నారు.

కేసీఆర్, జగన్ ఓ ప్రత్యేకమైన కూటమి:

దేశ రాజకీయాలంతా ఓ వైపు సాగుతూంటే..బీఆర్ఎస్, వైసీపై మాత్రం మరో వైపు సాగుతూంటాయి.వారు కాంగ్రెస్ కూటమిలోకి వెళ్లలేరు. బీజేపీ కూటమిలోకి వెళ్లలేరు. కాంగ్రెస్ కూటమిలోకి వెళ్తే ఎక్కడ టార్గెట్ అవుతామో, ఎక్కడ కేసుల పాలవుతామోనన్న భయం ఉంటుంది. అదే సమయంలో వీర బీజేపీ కూటమిలోకి వెళ్లలేరు. ఇద్దరికీ ఓటు బ్యాంక్ సమస్య ఉంటుంది. జగన్ బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే ఆయన పార్టీ నిర్వీర్యం అయిపోతుంది. కేసీఆర్ ఇప్పుడు చాలా ఓటు బ్యాంక్ ఆ పార్టీకి కోల్పోయారు కాబట్టి..పొత్తులు పెట్టుకోవడానికి రెడీనే,కానీ బీజేపీనే ఆసక్తి చూపించడం లేదు. పార్టీని విలీనం చేయడానికి కూడా సిద్ధపడ్డారని సీఎం రమేష్ చెప్పారు. సాధ్యం కాలేదు. అందుకే తాము ఓ కూటమిగా ఉండాలని కేసీఆర్, జగన్ అనుకుంటున్నారు.

ఎన్ని ఎక్కువ ఎంపీ సీట్లు వస్తే అంత బలమని వీరి ప్లాన్:

జగన్ పుట్టినరోజు సందర్భంగా సజ్జల..జగన్మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా చక్రం తిప్పుతారని జోస్యం చెప్పారు. అందరి లక్ష్యం అదే. కేసీఆర్ కూడా అలాంటి లక్ష్యం కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కానీ కలసి రావడం లేదు. గత ఎన్నికల్లో ఏపీ,తెలంగాణ, మహారాష్ట్ర ఇలా కొన్ని రాష్ట్రాలను టార్గెట్ చేసి రాజకీయాలు చేస్తే జీరో ఫలితం వచ్చింది. అటు జగన్ పరిస్థితి అంతే. అంతే వచ్చే ఎన్నికల్లో అయినా ఆ చక్రం తమ చేతికి వస్తుందని అనుకుంటున్నారు. వైసీప బలం తనకు అదనపు బలం అవుతుందని కేసీఆర్ అనుకుంటున్నారు. జగన్ అలా అనుకోకపోయినా, ఇప్పటికైతే కేసీఆర్ తో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు.

వచ్చే ఆరు నెలల్లో బీజేపీపై డైరక్ట్ ఎటాక్ ప్రారంభిస్తారా?

వచ్చే ఆరు నెలల్లో తమ రాజకీయ వ్యూహాన్ని మార్చుకుని బీజేపీపై వీరు యుద్ధం ప్రకటించబోతున్నారని తాజా పరిణామాలను బట్టి అర్థం అవుతోందని రాజకీయ వర్గాలంటున్నాయి. కానీ ఇప్పుడు మాట్లాడే మాటలన్నీ కేవలం బీజేపీకి తామున్నామని గుర్తు చేయడానికేనని కొంత మంది అంటున్నారు. ప్రస్తుతం బీజేపీ హైకమాండ్ వీరి ఉనికిని పెద్దగా గుర్తించడం లేదు. వీరు కనుక..బీజేపీపై యుద్ధం ప్రకటిస్తే..రాజకీయాల్లో కాస్త మార్పు వస్తుంది. కానీ వీరు ఆ ధైర్యం చేస్తారా ఆరంభ శూరత్వమా అన్నది త్వరలో తెలుస్తుంది.



## క్రైస్తవుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా.MLA మేఘారెడ్డి ..

**ఉదయం న్యూస్ వనపర్తి.**

క్రైస్తవుల సంక్షేమ అభివృద్ధికి తాను ఎప్పుడు కట్టుబడి ఉంటారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ క్రైస్తవుల అభివృద్ధి కోసం పాటుపడి ఉందని అందులో భాగంగానే క్రిస్మస్ వేడుకలు నిర్వహించడానికి రెండు లక్షల రూపాయలను కేటాయించిందన్నారు క్షేత్రస్థాయిలోని చర్చలకు సైతం 30 వేల రూపాయలు మంజూరు చేసిందని నిర్వాహకులు అందుకు సంబంధించిన నిబంధనను పాటిస్తూ వాటిని బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకొని తీసుకోవాల్సిందిగా ఆ సూచించార.వనపర్తినియోజకవర్గ పరిధిలో ఉన్న చర్చిల అభివృద్ధికి తాను సహకారం అందిస్తానని నిర్వాహకులు అందరూ చర్చిల బాగు కోసం కావలసిన పనుల నివేదికను తయారు చేసేవల్సిందిగా ఆయన వారికి సూచించారు.రెండు ఎకరాల్లో క్రైస్తవ సంఘ భవన నిర్మాణం కోసం గ్రేవ్ యార్డ్ కోసం తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో %=ఋూ% సుబ్రహ్మణ్యం జిల్లా అధికారి అఫ్జలుద్దీన్, ఉప కలెక్టర్ శ్రావ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, క్రైస్తవ సోదరులు బెంజిమెన్, జానప్ప జాన్, రాజు, గోర్ల అనిల్ గంధం బాలరాజు వేణు శ్రీకాంత్ తిమోతి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హిందీ సలహా కమిటీ సభ్యుడిగా డాక్టర్ పి.సి. రాయులు నియామకం

**తిరుపతి జిల్లా ప్రతినిధి ఉదయం న్యూస్ (23.12.25)**



భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, డాక్టర్ పి.సి. రాయులను ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల మంత్రిత్వ శాఖ పరిధిలోని హిందీ సలహా కమిటీ సభ్యుడిగా నామినేట్ చేసింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని, మూడేళ్ల కాలపరిమితి వరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వం పేర్కొంది.

డాక్టర్ పి.సి. రాయులు గతంలో భారత ప్రభుత్వంలోని పలు కీలక మంత్రిత్వ శాఖలు మరియు చట్టబద్ధమైన సంస్థలలో సభ్యుడిగా విశేష సేవలు అందించారు. రైల్వే మంత్రిత్వ శాఖ, బొగ్గు మరియు ఉక్కు మంత్రిత్వ శాఖ, గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ , ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , మరియు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వంటి సంస్థల్లో ఆయన సభ్యుడిగా పనిచేశారు.

అంతేకాకుండా, డాక్టర్ పి.సి. రాయులు భారత ప్రభుత్వ ఆహార శుద్ధి పరిశ్రమల టాస్క్ ఫోర్స్ ఛైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు.

ప్రజా పరిపాలన మరియు విధాన సలహా రంగాలలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం, సదరు మంత్రిత్వ శాఖ అధికారిక కార్యకలాపాలలో హిందీ భాషను సమర్థవంతంగా ప్రోత్సహించడానికి మరియు అమలు చేయడానికి ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## టీడీపీ మండల మైనారిటీ అధ్యక్షుడిగా ముల్లా.మోయిన్..

**హొళగుంద ఉదయం న్యూస్**



మండల మైనారిటీ అధ్యక్షుడిగా యువనాయకుడు ముల్లా.మోయిన్ నియమితులయ్యారు. మంగళవారం టీడీపీ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడే యువ నాయకుడికి తగిన గౌరవం దక్కింది. టిడిపి యువ నాయకుడు ముల్ల మోయిన్ సిబిఎన్ ఆర్మీ లో చురుకుగా పనిచేస్తూ, 2014 నుండి తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల, పార్టీ నాయకుల మన్ననలు పొందుతున్నారు.తెలుగుదేశం పార్టీలో యువనాయకుడిగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించారు. యువనాయకుడు ముల్లా మోయిన్ టిడిపి పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి చేసిన కృషి,సేవలను గుర్తించి నేడు మండల మైనార్టీ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.తన సేవలను గుర్తించి మండల మైనారిటీ అధ్యక్షునిగా నియమించిన ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్,మండల టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## పిడుగురాళ్లలో రైతు కూలీ మహిళలు నిరసన



**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, డిసెంబర్ 23 :**

గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగాన్ని, పేదల వలసలను మరింతగా పెంచే కేంద్ర ప్రభుత్వ నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టం( వి బి - జి రాం జీ) ని ఉప సవరించుకోవాలని కోరుతూ రైతు కూలి సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా నాయకులు నీలాద్రి రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం పిడుగురాళ్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత పిడుగురాళ్ల పట్నంలోని లెనిన్ నగర్ ప్రాంతం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంబాబుతో పాటు పలువురు రైతు కూలీ మహిళలు పాల్గొన్నారు.

## 2026 జనవరి 03 న ముగ్గుల పోటీల కార్యక్రమం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**




చాగలమర్రి లోని శ్రీ చైతన్య భారతి ఉన్నత పాఠశాల నందు 2026 నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభ సందర్భంగా జనవరి మూడవ తేదీన ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పొన్నంపల్లి మల్లికార్జున తెలియజేశారు. ఈ ముగ్గుల పోటీలో కార్యక్రమంలో అదే పాఠశాలలో విద్య ను అభ్యసిస్తున్న పిల్లల కుటుంబీకులు మాత్రమే పాల్గొనాలని, ఈ ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు ఈనెల 27వ తేదీ వరకు వారి పేర్లను 50/- చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని వివరాల కోసం 7794875606, 8008444026, 9642918421ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 2000 రూపాయలు, రెండవ బహుమతిగా 1000 రూపాయలు, మూడో బహుమతిగా 700 రూపాయలు నాలుగవ బహుమతి నుంచి పదవ బహుమతి వరకు గెలుపొందిన వారికి చీరలు అందజేయడం జరుగుతుందని పాఠశాల యాజమాన్యం వారు తెలియజేయడం జరిగింది

## రైతు పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని డీసీసీబీ చైర్మన్ మంచూరుసూర్యనారాయణ రెడ్డి అన్నారు ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలందరికీ రైతు బాంధవుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో అన్నదాత సుఖీభవ, ఉచిత కరెంట్, సబ్సీడీపై విత్తనాలు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్న శుభ తరుణాన రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు

## యుటిఎఫ్ జిల్లా కమిటీలో బద్వేల్ కు సముచిత స్థానం.

-జిల్లా కార్యదర్శిగా కె.సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ గా టి.శివ ప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా వీరదాసరి క్రిస్టఫర్ ఎన్నిక.

బద్వేలు ఉదయం ప్రతినిధి



మైదుకూరు పట్టణంలోని డిసిఎల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కౌన్సిల్ సమావేశాలలో జిల్లా కమిటీ ఎన్నికలలో బద్వేల్ కు సముచిత స్థానం లభించింది. బద్వేలు ప్రాంతం నుండి జిల్లా అధ్యక్షులుగా మాదన విజయ కుమార్ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శిగా బద్వేల్ పట్టణంలోని గుప్తానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కేతగాని సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ గా బద్వేల్ మండలం లోని రాంనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి.శివప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా గోపవరం మండలం రాధాకృష్ణ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పి.ఎస్.హెచ్.ఎం పనిచేస్తున్న వీరదాసరి క్రిస్టఫర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ రంగంలో వీరు చేస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా కమిటీలో చోటు లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేస్తున్న కృషికి యుటిఎఫ్ జిల్లా కమిటీ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాల కోసం ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామన్నారు.

## సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్ అభినందించిన

జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామపంచాయతీ కార్యాలయంలో, నూతన సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన బందెల సుజాత, బాలకిషన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు శాలువాతో సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్, కోహెడ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, డ్రైనేజ్ సమస్య మరియు వాటర్ పైప్ లైన్ లీక్ సమస్యలు వెంటనే బాగు చేయాలని కోరారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా సమిష్టిగా పనిచేయాలని సర్పంచ్ బందెల సుజాత, బాలకిషన్.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి కోరారు.

## హలో యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో"...

### దేవనకొండలో నిర్వహించిన గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో..

### దేవనకొండ తాసిల్దార్ ఎం. సుదర్శనం, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సి.రమేష్ లు యువతకు పిలుపు...

ఉదయం న్యూస్: దేవనకొండ డిసెంబర్ 23







నేటి యువతరం మాలగ్రద్వ్యాలను మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దేవనకొండ మండల తహసీల్దార్ ఎమ్. సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షులు సి. రమేష్ లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం,గుట్కా%-%గంజాయి%-%మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో "హలో యువత మేలుకో %-% చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో" పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్ లను ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు విద్యార్థులతో కలిసి మరియు దేవనకొండ తహసీల్దార్ ఎమ్.సుదర్శనమ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..."ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్రవాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు ,విద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుంబ శాంతిని పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. యువతను వ్యసనాల బారిన పడదీయడానికి ప్రయత్నించే మాఫియాలు, అక్రమ వ్యాపారులపై సామాజిక జాగ్రత్త తప్పనిసరి అని పేర్కొన్నారు. కుటుంబం%-%పాఠశాల%-%పోలీసులు%-%సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలం" అని తెలిపారు. యువజన సంఘాలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.
"రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీ, ప్రతి గ్రామం, ప్రతి నగరంలో యువజన%-%విద్యార్థి వర్గాలలో విస్తృత ప్రచారం ప్రారంభిస్తున్నామన్నారు. వాల్‌పోస్టర్లు, అవగాహన సమావేశాలు, ర్యాలీలు, కళాజాథాలు, సెమినార్ల ద్వారా 'వ్యసనాలన్నీ వినాశనాలకు ప్రారంభం'
అనే సందేశాన్ని ప్రతి యువకునికి చేరుస్తాం" అని తెలిపారు. ముఖ్యంగా వ్యసనాల వ్యాపారానికి రాజకీయ సంరక్షణ ఉండకూడదన్నారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. వ్యసనం వ్యక్తిగత సమస్య కాదు అని కుటుంబం, సమాజం, రాష్ట్రాన్ని ప్రభావితం చేసే సామూహిక ప్రమాదం అన్నారు . అందుకే ఆటలు, క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె. భాస్కర్, యువజన సంఘం మండల నాయకులు విజయ్ ప్రకాష్ రవితేజ మనోజ్ భరత్ రాజేంద్ర వెంకటేష్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంతోనే అధిక దిగుబడులు

రాయచోటి, ఫిబ్రవరి 23:(ఉదయం ప్రతినిధి )



ఆధునిక పద్ధతులతో వ్యవసాయం సాగిస్తే అధిక దిగుబడులు వస్తాయని సంభే పల్లె మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ తెలిపారు .మంగళవారం సంబేపల్లి గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ స్రవంతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సంబేపల్లి సమీపంలో సాగుచేసిన ఉలవ పంటను వ్యవసాయ అధికారులు పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులకు ఏవో కిషోర్ నాయక్ పలు సూచనలను, సలహాలను అందించారు .ఈ ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా సాగు కాకపోవడం దురదృష్టకరమన్నారు. సీజన్ ప్రారంభంలో వర్షాలు లేకపోవడంతో మండల వ్యాప్తంగా కేవలం 30 శాతం మాత్రమే పంటలు సాగుకు నోచుకున్నాయని తెలిపారు. వేరుశనగ ,కంది, అలసంద, అనప ఉలవ పంటలలో అరకొరగా వచ్చిన దిగుబడులు గత నెలలో కురిసిన వర్షపు జల్లులకు పూత పిందె రాలిపోయి దిగుబడులు కూడా అంతంత మాత్రమే వచ్చాయని వివరించారు .అయితే ఇటీవల కురిసిన వర్షాలకు బోర్లలోను,, చెరువులు ,కుంటల్లో నీటి మట్టాలు పెరగడంతో ఈ రబీ సీజన్ లో పంటలు విస్తీర్ణం పెరగవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా ఆయకట్టు భూముల్లో, బోర్ల కింద వరి నాట్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. వరిలో అధిక దిగుబడులను ఇచ్చే పొట్టి రకాల సరికొత్త వంగడాలను సాగు చేసుకోవాలని సూచించారు. పొట్టి రకాల వరి వంగడాలు వాతావరణ ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తాయని తెలిపారు. సోనా మసూరి, ఎన్డీఆర్ఎల్ రకాలతో పాటు పూనమ్ తదితర వరి రకాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు. సకాలంలో పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా పంటల ఎదుగుదలపై చీడపీడలు, తెగుళ్ల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వీటిని వ్యవసాయ అధికారుల సూచనలతో నివారణ చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని చెప్పారు. త్వరలో రైతులకు సబ్సిడీ కింద రైతురధాలు, వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర రైతులు సిద్దయ్య, పాపయ్య, శివరాం, అమర్నాథ్ రెడ్డి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

ఉలవ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

## దేశవ్యాప్త సార్వత్రిక

### సమ్మె కు కార్మికులు సిద్ధం కండి

నరసరావుపేట, ఉదయం న్యూస్, డిసెంబర్ 23 :




నరసరావుపేట పట్టణంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో ఏఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ వెలుగూరి రాధాకృష్ణమూర్తి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా కార్మిక చట్టాన్ని రద్దుచేసి లేబర్ కోడ్స్ నీ తీసుకురాటాన్ని ఏఐటీయూసీగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అదేవిధంగా 12 గంటల పని దినాలను పెంచడాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని, కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని, ఫిబ్రవరిలో జరిగే దేశవ్యాప్త సార్వత్ర సమ్మెకు కార్మికులు కార్మిక సంఘాల్లోన్ని సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ని పరిరక్షించేందుకు కలిసికట్టుగా పోరాటాలు కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చిన తర్వాత దేశ సంపద మొత్తాన్ని ఆదాని అంబానీలకి తాకట్టు పెడుతున్నారని, అదేవిధంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల మొత్తాన్ని అమ్ముతూ ప్రైవేటు వ్యక్తులకి ఊడిగం చేస్తున్నారని, ఒకప్పుడు బ్యాంకులు జాతికరం చేస్తే ఇప్పుడు ప్రైవేట్ పరం చేస్తున్నారని, ఉద్యోగ భద్రత లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన సిద్ధమవుతామని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, కోయ శీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ మరియు వార్డు సభ్యులను సన్మానించిన మాజీ మంత్రిసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.



వనపర్తి మండలం గుంతతండా నూతన సర్పంచ్ శంకర్ నాయక్ ఉపసర్పంచి రంగా మరియు వార్డు సభ్యులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, నాగన్న యాదవ్, వేణు రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, ఉస్మాన్, జోహార్ హుస్సేన్, సయ్యద్ జమీల్, మాజీ సర్పంచ్ గౌడ నాయక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, మల్లయ్య, మంద రాము, సకురు తదితరులు పాల్గొన్నారు,



## లోక కల్యాణం కోసం ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవం.

ఉదయం న్యూస్ వనపర్తి.

సంప్రదాయంగా మండల పూజ మహోత్సవానికి రావుల చంద్రశేఖరరెడ్డి సహకారం.భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. ముత్తు కృష్ణ గురుస్వామి. చీర్ల.కృష్ణ గురుస్వామి శబరిమల అయ్యప్ప ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే మండల పూజకు అనుసంధానంగా వనపర్తి అయ్యప్ప స్వామి ఆలయం తేది 26.12.2025రోజు ఘనంగా మండల పూజ మహోత్సవం జరుగుతుందని ఇట్టి మండల పూజ ప్రతి సంవత్సరంలాగ రావుల.చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీ సహకారం అందిస్తున్నారని అధ్యక్షులు ముత్తు కృష్ణ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చీర్ల.కృష్ణ గురుస్వామి తెలిపారు. మండల పూజకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఈరోజు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముత్తు కృష్ణ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయం(రాజానగరం)నందు అత్యంత వైభవంగా మండల పూజ నిర్వహించబడుతుంది అని ఉదయం 5.30గంటలకు మూలవిరాట్టుకు అభిషేకాలు 8.30గంటలకు ఉత్సవమూర్తికి అభిషేకాలు 10.00గంటలకు పంబ ఆరాట్టు.....పల్లకిసేవ 11.00గంటలకు సహస్రనామార్చన 12.30గంటలకు అన్నమయ్యప్ప ఆరాధన.... అన్నప్రసాద వితరణ.
సాయంత్రం 6.30గంటలకు దివ్యపదునేట్టాంబడి పడిపూజ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో సమస్త భక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొంటారని అదేవిధంగా గురుస్వామి వాకిటి.శ్రీధర్ నారికేళ పూజ మహోత్సవం నిర్వహించబడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమములో ఆలయ ప్రధాన కార్యదర్శి చీర్ల.కృష్ణ గురుస్వామి,కోశాధికారి పాపిరెడ్డి గురుస్వామి,వాకిటి.శ్రీధర్ గురుస్వామి,నందిమల్ల.అశోక్ గురుస్వామి,గోపి గురుస్వామి,కె.వి.ఆర్ గురుస్వామి,నాగరాజు గురుస్వామి,రామకృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలకు ట్రాక్టర్ మంజూరు.అధ్యాపకులకుఅందజేసిన ఎమ్మెల్యే.

ఉదయం న్యూస్ వనపర్తి.




వనపర్తి జిల్లా కు సంబంధించిన బిఎస్సి అగ్రికల్చర్ పెద్దగూడెంలోని కళాశాలలో విద్యార్థుల సాంకేతిక విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ట్రాక్టర్ను మంగళవారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కళాశాల అధ్యాపకులకు అందజేశారు.నాలుగు సంవత్సరా లుగా కొనసాగే అగ్రికల్చర్ బీఎస్సీ కోరుచు నందు పెద్దగూడెం కళాశాలలో 336 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని ఇందుకు సంబంధించి సాంకేతికపరమైన విద్యాభ్యాసం కోసం ట్రాక్టర్ ను ప్రభుత్వం కళాశాలకు మంజూరు చేసినట్లు వారు పేర్కొన్నారు.మంజూరైన ఈ ట్రాక్టర్ ను ఎమ్మెల్యే మేఘారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి కి అందజేశారు.కార్యక్రమంలో డిసిఓ శ్రీవేణి, ఏటీపీ స్వాతి, టీచింగ్ ఫ్యాకల్టీ సంధ్య రెండవ, నాలుగవ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి... ఎంపీడీవో విశ్వమోహన్

తుగ్గలి:ఉదయం న్యూస్:



స్వామిత్వ సర్వేను నిర్వహించు అధికారులకు ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు సహకరించాలని తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. మంగళవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలో మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు,వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,గ్రామ సర్వేయర్లకు "స్వామిత్వ","గ్రామ పంచాయతీల స్వంత ఆదాయం వనరుల పెంపుదల"పై శిక్షణా కార్యక్రమంను ఎంపీడీవో విశ్వమోహన్ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీహరి,మారుతి ప్రసాద్ లు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కె.విశ్వమోహన్ మాట్లాడుతూ తుగ్గలి మండలంలో అన్ని గ్రామాలలో గ్రామ కంఠంలో ఉన్నటువంటి ఇళ్లను కొలిచి ఇళు యజమానులకు ఆస్తులకు సంబంధించిన కార్డులను మంజూరు చేయుటకు గురించి,ఏవిధంగా ఇళ్లను సర్వే చెయ్యాలో అధికారులకు తెలియజేశారు.స్వామిత్వ కార్యక్రమం ద్వారా ప్రాపర్టీ కార్డు మంజూరు అయితే ఆ ప్రాపర్టీ కార్డును బ్యాంకు లోన్లకు సైతం ఉపయోగించుకోవచ్చునని,భవిష్యత్తులో స్థలాల సమస్య,ఆక్రమణల సమస్య ఉండబోదని,విభాగాల వివాదాలు కూడా ఉండవని తెలియజేశారు.కావున జనవరి 2వతేదీ నుంచి ప్రారంభం కాబోయే "స్వామిత్వ" సర్వేను నిర్వహించే అధికారులకు ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు అందరూ సహకరించి ఈ కార్యక్రమం వేగంగా కొనసాగేందుకు సహకరించాలని ఎంపీడీవో విశ్వమోహన్,డిప్యూటీ ఎంపీడీవో పి.శ్రీహరి,మండల జిఎస్డబ్ల్యూఎస్ ఆఫీసర్ మారుతి ప్రసాద్ పేర్కొన్నారు.ఈ శిక్షణను పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శివ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్,సర్వేయర్ సాయికుమార్ శిక్షణను ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి**

**రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?**

**పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు**

**ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి**

**పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన**

**కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు**



పెద్దపల్లి: కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారం పెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

# ఉగాదికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన

**ఎపిలో నిర్మించే చిత్రాలకు రాయితీలు ఇస్తాం**

**జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ ఉత్సవాలు**

**పోస్టర్ ఆవిష్కరణచేసిన మంత్రి కందుల దుర్గేశ్**



అమరావతి: వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది. కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఏ రకమైన ఆలోచన చేయాలి? వాళ్ల ఇబ్బందులను తొలగించాలన్న దానిపై ఇందులో మాట్లాడతాం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ వర్గాలేవీ పాల్గొనడం లేదు. వారితో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వారికి వివరిస్తామని మంత్రి దుర్గేశ్ వివరించారు. బడ్జెట్‌ను బట్టి సినిమాకు సహకారం అందించాలని ఒక ఆలోచన ఉంది. అలాగే ఏపీలో షూటింగ్ చేసిన సినిమాలకు ఇంకొంత సపోర్ట్ చేయాలి. థియేటర్ల నుంచి ఆదాయం తగ్గుతోంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న విధి విధానాల ప్రకారం అత్యధిక బ్జడెట్ సినిమాలకు సహకారం అందిస్తున్నాం. ఇక్కడ రెండు వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నటీనటుల పారితోషికం కాకుండా సినిమా బ్జడెట్ ఎక్కువగా ఉంటే ఆ సినిమాకు సహకారం ఇవ్వాలని ఒక వాదన నడుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికంతో కలిపితే సినిమా బ్జడెట్ అవుతుందన్న మరో వాదన కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యే మార్గంగా ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. ఏపీలో ఎక్కువగా షూటింగ్ సినిమాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం అని మంత్రి వివరించారు.

## బిర్యానీ తిన్న మత్స్యకారులకు ఫుడ్ పాయిజనింగ్

కాకినాడ: కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో విషతుల్య ఆహారం కలకలం రేపింది. తీర ప్రాంతానికి చెందిన కొందరు మృత్సకారులు అస్వస్థతకు గురవ్వడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఉప్పాడ తీర ప్రాంతానికి చెందిన 8 మంది మత్స్యకారుల సమూహం ఇటీవల చేపల లోడింగ్ కోసం బైరవపాలెం వెళ్లారు. తిరిగి వచ్చే సమయంలో ఆకలేసి తాళ్లరేవు సమీపంలో గల ఓ హోటల్లో బిర్యానీ ఆరగించారు. ఫుడ్ పాయిజన్ కావడంతో.. అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో వారిని యు.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికులు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే.. అక్కడి వైద్యులు వీరిని పరీక్షించిన తర్వాత ప్రమాదమేమీ లేదని నిర్ధారించారు. దీంతో బాధితులు సహా వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం.. వారు పిఠాపురంలో చికిత్స పొందుతున్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్



తిరుమల:ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ డా. వి. నారాయణన్ సోమవారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది. నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.

# రాజధాని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు

**జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**

గుంటూరు:జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ? అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారం

**చెవిరెడ్డిని విచారించిన సిట్**

అమరావతి: టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సోమవారం విచారించింది. విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న చెవిరెడ్డిని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విచారించారు. కల్తీ నెయ్యి కుంభకోణం జరిగిన సమయంలో టీటీడీ బోర్డు సభ్యుడుగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు అనుమతి ఇవ్వడంతో సోమవారం విచారణ చేపట్టారు. విచారణలో అప్పట్లో నెయ్యి కాంట్రాక్టును మార్చిన అంశం, ఆ నిర్ణయం వెనుక ఉన్న కారణాలు, సంబంధిత వ్యక్తులతో జరిగిన చర్చలపై సీబీఐ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఈ వ్యవహారానికి సంబంధించి కీలక సమాచారాన్ని చెవిరెడ్డి నుంచి సేకరించినట్లు సమాచారం. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో

అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరుస కేసుల్లో ఆయనపై విచారణ కొనసాగుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కల్తీ నెయ్యి కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

# ఉపాధిహామీ పథకంలో మార్పు సరికాదు

**వెంటనే కేంద్రానికి ఎపి లేఖ రాయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్**



విజయవాడ: ఉపాధిహామీ చట్టం స్థానంలో జీరాంజీ పథకం తీసుకురావడం సరికాదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, కొత్త పథకం వల్ల వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు. రాయలసీమలోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ గతంలో ఆకలిచావులు ఉండేవని, ఉపాధిహామీ వల్ల తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 50 రోజులు దొరుకుతున్న పనికి గ్యారంటీ లేకుండా పోతుందని పేర్కొన్నారు. నూతన నిబంధనల వల్ల రాష్ట్రంపై రూ.3000 కోట్ల భారం పడుతుందని వివరించారు. అయినా టిడిపి, వైసిపి నాయకులు నోరెత్తడం లేదని విమర్శించారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతోపాటు, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు సోమవారం ఆందోళనకు దిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చేపట్టిన చట్ట సవరణను వ్యతరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి.

# వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

**మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి**

మంచిర్యాల/ఖమ్మం: రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మంచిర్యాల, ఖమ్మంలలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయిడుపేట బైపాస్ రోడ్డు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పాముల కేశవులు అనే ద్విచక్ర వాహనదారుడిని ఖమ్మం నుంచి నాయుడు పేట వైపుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీ కొట్టింది. దింతో తీవ్ర గాయాలపాలైన కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఇస్రో మరో భారీ ప్రయత్నం



24 బాహుబలి రాకెట్ ప్రయోగం

నెల్లూరు: సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ

రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో చైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

**ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే**

**నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం**

**కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య**



సూర్యాపేట: తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్లలె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు

# సవాళ్లు ఎవరి ప్రయోజనాల కోసం !



రాష్ట్రం విభజన జరిగి 12 ఏళ్ల కావస్తోంది. అంటే పుష్కరకాలం గడిచింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో సాధించింది సున్నా. ఓ రకంగా చెప్పాలంటే విభజన వల్ల రాజకీయ పార్టీలు, కొందరు నేతలు బాగుపడ్డారు తప్ప ప్రజలు ఏ విషయంలోనూ బాగుపడలేదు. వారికి ఎలాంటి ఉపయోగం కలగలేదు. అయినా రాష్ట్రాలను బాగు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ సవాళ్ల విసురుకుంటూ..జనాలను మోసం చేస్తున్నారు. అక్కడ చంద్రబాబు, జగన్ సవాళ్లు, ఇక్కడ కెసిఆర్ బృందం, రేవంత్ బృందం పరస్పర సవాళ్లతో కాలం గడుపుతున్నారు. తామంతా మంచే చేశామని, పాలన బ్రహ్మాండంగా చేసామని ఇరు రాష్ట్రాల సిఎంలు, సిఎంలుగా పనిచేసిన వారు చెప్పుకుంటున్నారు. మధ్యలో రాండి చర్చిద్దాం..అంటూ సవాళ్ల విసురుకుంటున్నారు. ఉచిత పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించడం తప్ప వీరు చేసిన పాలనలో గొప్పతనం ఏదీ లేదు. పైగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుపోయాయి. ఉమ్మడి ఎపికన్నా విడిపోయాక రెండు తెలుగు రాష్ట్రాలు దగపడ్డాయి. ఇకపోతే తాజాగా కెసిఆర్ మరోమారు మీడియా ముందుకు రావడం, నదీజలాలపై మాట్లాడడం, సర్కార్‌కు సవాల్ విసరడంతో ఇప్పుడు మరోమారు తెలంగాణలో సవాళ్ల పర్వ నడుస్తోంది. కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందన్న కాంగ్రెస్ ప్రభుత్వ వాదనగా ఉంది.. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం),తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలని సంతకం పెట్టింది కేసీఆరే అని, ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే అని రేవంత్ సర్కార్ విమర్శిస్తోంది. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభ మైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారని విమర్శలు అందుకున్నారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతామని, కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం అని కూడా కరేవంత్ అంటున్నారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని కూడా సవాల్ విసిరారు. అంతేగాకుండా కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. ఇక కెసిఆర్ వ్యవహార శైలి మరోలా ఉంది. కృష్ణాజలాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగాటను, రెండేండ్ల కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను కేసీఆర్ ఏకరువు పెట్టారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల ప్రజల జీవన్మరణ సమస్య అన్నారు.ప్రజలను ఏమార్చినంత సులువుగా పాలన చేయడం చేతిగాని విఫల నేత అని పరోక్షంగా రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ఇంతకాలం నోరు తెరిస్తే చావు శకునాలు, నెత్తుటి కూతలు కూసిన బేతాళ మాటలను కేసీఆర్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై రెండేండ్ల నుంచి నేను మౌనం పాటించి చూసుకుంటూ వస్తున్నట్లు వెల్లడించారు. తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు నేను బయలుదేరాను. ప్రజల మధ్యలో అటు కేంద్రాన్ని ఎక్స్‌పోజ్ చేస్తం. ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కచ్చితంగా ఎండగడుతం. చాలా పెద్ద ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడుతం అని ప్రకటించారు. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన సభలు పెడుతం. ప్రజా ఉద్యమాలు చేస్తం. పెద్ద బహిరంగ సభలు పెడుతం. బహిరంగ సభలకు నేను స్వయంగా అటెండ్ అవుతున్నా. ప్రజాక్షేత్రంలో ఈ ప్రభుత్వ నిష్క్రియా పరత్వాన్ని ఎండగడుతం అని కేసీఆర్ ప్రకటించారు.మా హయాంలో ఈ రాష్ట్రం ఒక పద్ధతి ప్రకారం ముందుకు నడిచింది. సంక్షేమం, అభివృద్ధి, పారిశ్రామికం, ఐటీ రంగం, క్రైమ్ తగ్గింపు, లాండ్ అండ్ ఆర్డర్ నిర్వహణలో మంచి పద్ధతిలో ముందుకు పోయింది. ఇప్పుడు మానభంగాలు, నడి రోడ్డుపై హత్యలు జరుగుతున్నా అడిగే దిక్కులేదు. అప్పుడు పీస్ ఫుల్ స్టేట్ ఉండె.. ఇప్పుడవన్నీ మాయమైనయని అన్నారు. యూరియా సప్లయ్ చేసే తెలివి లేదా వీళ్లకు? మా గవర్నమెంట్ ఉన్నప్పుడు రైతులు ఆటోకు డబ్బులిచ్చి పది బస్తాలు తెచ్చియ్యి బాబూ అంటే.. తెచ్చి ఎకడో పొలంకాడ పడేస్తుండె. ఇవ్వాల రైతులు రోజుల తరబడి లైన్లలో చెప్పులు పెడుతున్నరు. రాష్ట్రం ఏర్పడక ముందు చెప్పుల లైన్లు ఉండె. బీఆర్ఎస్ ఉన్నన్ని రోజులు చెప్పుల లైన్లు మాయమైనయ్. కాంగ్రెస్ రాగానే మళ్లీ చెప్పుల లైన్లు స్టార్ట్ అయినయ్ అంటూ విమర్శలు సంధించారు. ఎంతసేపు రియల్ ఎస్టేట్ దందా తప్ప పాలమూరుకు రెండేండ్ల నుంచి రూపాయి పెట్టలేదు. తట్టెడు మట్టి తీయలేదు. వెనుక ఎవరి ఒత్తిడి ఉన్నది? ఎవరి ప్రయోజనాలు కోరుతున్నట్టు అని నిలదీసారు. 10 టీఎంసీలకు మా గవర్నమెంట్ ప్రాజెక్టు కోసం డీపీఆర్ పంపింది. ఇప్పుడేమో ఆ డీపీఆర్ తిప్పి పంపించిండ్రు.. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం చేతకాకపోతే, రాష్ట్రానికి వస్తున్న నీళ్లను కూడా కాపాడే పరిస్థితి లేకపోతే.. ఇదేం దద్దమ్మ ప్రభుత్వం? కేంద్రం మొత్తం డీపీఆర్ పంపిస్తే ప్రాజెక్టుని ఆగం చేసే పరిస్థితి వస్తే.. వీళ్ల నుంచి సప్పుడులేదంటూ కెసిఆర్ తనదైన శైలిలో విరుచుకు పడ్డారు. మొత్తానికి ఇప్పుడు పరస్పర సవాళ్లు తప్ప పాలనపై ఎలాంటి సూచనలు లేవు. మధ్యలో ప్రజలు ఆగమవుతున్నారు. రాష్ట్రం అప్పులపాలు అవుతోంది. ఇదంతా నాయకత్వ లోపంగానే చూడాలి. ఇందులో గతంలో పాలించిన, ఇప్పుడు పాలిస్తున్న వారే బాధ్యులు. అప్పుల గురించి చర్చించాలి. నీటి వాటాలపైనా చర్చించాలి.

# భారత్, న్యూజిలాండ్‌ల మధ్య స్వేచ్ఛా వాణిజ్యం

**ఇరు దేశాల మధ్య కుదరిన ఒప్పందం**



న్యూఢిల్లీ: భారత్, న్యూజిలాండ్‌లు ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. భారత్- న్యూజిలాండ్‌ల మధ్య సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం జరిగిన చర్చలు విజయవంతంగా ముగిశాయి. ఈ మేరకు భారత ప్రధాని మోడీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌లు ఫోన్ సంభాషణల అనంతరం సోమవారం ప్రకటించారు. ఇప్పటికే భారత్ పలు దేశాలతో ఎఫ్‌టిఎ (స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం)ను కుదుర్చుకుంది. గత కొన్ని సంవత్సరాల్లో భారత్ ఒమన్, యుకె, ఇఎఫ్‌టిఎ దేశాలు, యుఎఇ, ఆస్ట్రేలియా, మారిషస్ దేశాలతో వాణిజ్య ఒప్పందాల తర్వాత తాజాగా న్యూజిలాండ్‌తో కుదర్చుకున్నది ఏడవ ఒప్పందం. '9 నెలల సమయంలో ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ముగిశాయి. ఈ ఒప్పందం రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవాలనే ఉమ్మడి ఆశయం, రాజకీయ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది. ఎఫ్‌టిఎపై ఇద్దరు నాయకులు అంగీకరించారు అని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ÷ూగా, ఈ స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలను గణనీయంగా పెంచుతుంది. మార్కెట్‌ను మెరుగుపరుస్తుంది. పెట్టుబడి ప్రవాహాలను ప్రోత్సహిస్తుంది. వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేస్తుంది. అలాగే ఇరు దేశాల్లో వివిధ రంగాలలోని ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, రైతులు, ఎంఎస్ఎంఇలు, విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాల్ని కల్పిస్తుంది. రాబోయే ఐదు సంవత్సరాల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, రాబోయే 15 సంవత్సరాలలో న్యూజిలాండ్ నుండి భారత్‌లో 20 బిలియన్ డాలర్ల మేర పెట్టుబడి సాధించడంపై ఇరువురు నేతలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. న్యూజిలాండ్ నుండి భారత్‌కి అయ్యే ఎగుమతులకు 95 శాతం సుంకాలను తగ్గిస్తుందని న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు. ఈ ఒప్పందం వల్ల రాబోయే రెండు దశాబ్దాల్లో న్యూజిలాండ్ నుంచి భారత్‌కి ఎగుమతులు 1.1 నుంచి 1.3 బిలియన్ డాలర్ల మేర పెరుగుతాయని అంచనా. వాణిజ్యాన్ని పెంచడం ద్వారా కివీ ఉద్యోగాలు, అధిక వేతనాలు, కష్టపడి పనిచేసే న్యూజిలాండ్‌వాసులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి అని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటనలో తెలిపారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహానికి సాక్ష్యమే ఈ ఒప్పందమని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చిలో లక్సన్ భారత్ పర్యటనకు వచ్చారు. అప్పుడు ప్రధానితో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపారు. నాలుగుసార్లు చర్చలు జరిపిన తర్వాత ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది.

# ఎంజి నరేగాకు తూట్లు పొడవడం దారుణం

## జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

## ఆర్ఎసెస్ భావజాలంతో పనిచేస్తున్న మోడీ

## రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగిన లెఫ్ట్ పార్టీలు

విజయవాడ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి -జి రాం జి 2025 (వికసిత్ భారత్-గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ? ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్నట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్మున్ని అవమానిస్తున్న బిజెపినీ నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు. జి రామ్ జి బిల్లు రద్దు చేసే వరకు వామపక్షాల ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ?. మోడీ, అమిత్ షాలు ప్రజల్లో మహాత్మా గాంధీ పేరు వినపడకూడదనే కుట్ర చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ పేరుతో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. కరువు ప్రాంతాలలో ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ తప్పుబట్టారు. కొత్త చట్టం రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమినేతలు తమ స్వప్రయోజనాల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారంటూ ధ్వజమెత్తారు. నేరేగా స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేసే వరకు గ్రామీణ ప్రాంత రైతు కూలీల పక్షాన నిలబడి చిత్తశుద్ధితో పోరాటం చేస్తామంటూ స్పష్టం చేశారు. ఈ ధర్నాలో ఆర్ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి జానకిరామ్, ఎస్ యు సి ఐ నాయకులు సుధీర్, న్యూ డెమోక్రసీ నేత రామకృష్ణ, లిబరేషన్ నాయకులు ఈశ్వర్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు బోయి సత్య బాబు, పివి ఆంజనేయులు, కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జెన్ జి వ్లాగన్ స్వాతి రోజుకు పవన్ అభినందనలు

**ఆమె సాహస యాత్రలపై డిప్యూటి సిఎం ఆరా**

అమరావతి:దేశవ్యాప్తంగా బైక్‌పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్ జి వ్లాగర్ స్వాతి రోజాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కల్యాణ్‌ని స్వాతి రోజా సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించినప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం పవన్ కల్యాణ్‌ని కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలిపారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కల్యాణ్ పంచుకున్నారు.

# పల్నాడు జిల్లాలో మరో దారుణం

**అన్నదమ్ములను నరికి చంపిన దుండగులు**

పల్నాడు:పల్నాడు జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. అన్నదమ్ములను గుర్తుతెలియని వ్యక్తులు నరికి చంపారు. దుర్గి మండలం అడిగొప్పలలో ఈ ఘటన జరిగింది. తమ్ముడు కొత్తా హనుమంతు, అన్న కొత్తా శ్రీరాంమూర్తిని ఆదివారం అర్ధరాత్రి వేటకొడవళ్లతో హతమార్చారు. హనుమంతును గ్రామం మధ్యలో.. శ్రీరాంమూర్తిని అమ్మవారి గుడి సమీపంలో అత్యంత కిరాతకంగా చంపేశారు. మృతులిద్దరినీ తెదేపా సానుభూతిపరులుగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈ జంట హత్యలపై పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆయన మాట్లాడారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని ఆదేశించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు.

# అసోం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం

**25 ఎకరాలు కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతి**

తిరుమల: కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి వైభవాన్ని ఈశాన్య భారతదేశంలో మరింత విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. గువాహటి నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యక్షేత్రం నిర్మాణం సాకారం కానుంది. అసోంలో అద్భుత దేవాలయ నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం సహకారం అందించనుంది. ఆలయ నిర్మాణానికి తొలుత నిర్ణయించిన 10.8 ఎకరాల భూమికి బదులుగా 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది. అస్సాం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య జరిగిన సంప్రదింపుల అనంతరం ఈ కీలక నిర్ణయం వెలువడింది. గువాహటి సమీపంలోని కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో 10.8 ఎకరాల భూమిని కేటాయించేందుకు అస్సాం ప్రభుత్వం గతంలోనే అంగీకారం తెలిపింది. అయితే డిసెంబర్ 7న అస్సాం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కేకే ద్వివేది టీటీడీ ఛైర్మన్‌కు లేఖ రాస్తూ గువాహటిలోని గర్భుక్ ప్రాంతంలో ఇప్పటికే ఉన్న శ్రీవారి ఆలయం మరియు సాంస్కృతిక సముదాయం నిర్వాహకుల సూచనలను ఛైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. కామ్రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో టీటీడీ శ్రీ వేంకటేశ్వర ఆలయం నిర్మిస్తే, అక్కడ ఉన్న ఆలయ ప్రయోజనాలకు భంగం కలగవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

ఈ నేపథ్యంలో శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని అస్సాంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సిల్చార్ లేదా డిబ్రూగఢ్ నగరాల్లో ఏర్పాటు చేయాలని అస్సాం సీఎం అదనపు ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ విషయాన్ని టీటీడీ ఛైర్మన్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన

ఈనెల 18న అస్సాం ముఖ్యమంత్రి డాక్టర్ హిమంత బిశ్వ శర్మకు లేఖ రాశారు. దేశంలోని ప్రతి రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతంలో కనీసం ఒక శ్రీ వేంకటేశ్వర ఆలయాన్ని స్థాపించడం ద్వారా హిందూ సనాతన ధర్మం, శ్రీ వేంకటేశ్వర స్వామివారి మహిమను విస్తరించాలన్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు టీటీడీ నిబద్ధతగా ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధప్రదేశ్ కొత్త రాజధాని అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 25 ఎకరాల భూమిని కేటాయించిన విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రికి గుర్తు చేస్తూ, సిల్చార్ లేదా డిబ్రూగఢ్ బదులుగా అస్సాం రాజధాని గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు కోరారు. ఈశాన్య భారతదేశానికి గువాహటి ప్రధాన కేంద్రంగా ఉన్నందున, భక్తుల సౌకర్యాలు, నిత్య అన్నదానం వంటి ధార్మిక కార్యక్రమాలతో కూడిన దివ్యక్షేత్రాన్ని ఏర్పాటు చేయడానికి సుమారు 25 ఎకరాల భూమిని కేటాయించాలని సిఫార్సు చేశారు. అలాగే ప్రతిపాదిత స్థలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అస్సాం ప్రభుత్వం ఆర్థిక సహకారం కూడా అందించాలని ఏపీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన సూచనలకు సానుకూలంగా స్పందించిన అస్సాం ముఖ్యమంత్రి గువాహటిలోనే టీటీడీకి 25 ఎకరాల భూమిని కేటాయించేందుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపారు. అలాగే ప్రతిపాదిత ప్రాజెక్టు అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందించేందుకు అంగీకరించారు. ఈ అంశాన్ని సౌహార్దపూర్వకంగా పరిష్కరించినందుకు ఆంధ్రప్రదేశ్ , అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులకు టీటీడీ ఛైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. భూమి కేటాయింపునకు సంబంధించిన విధివిధానాలను పూర్తి చేసి, ఈశాన్య భారతదేశంలో తొలి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించేందుకు అస్సాం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటామని తెలియజేశారు.

# ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో దెబ్బతిన్న రెండు నౌకలు

**రష్యా అధికారుల ధృవీకరణ**

మాస్కో: ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రెండు నౌకలు దెబ్బతిన్నట్లు రష్యా అధికారులు సోమవారం తెలిపారు. డ్రోన్ దాడిలో రెండు పిల్లర్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, నౌకల్లో మంటలు చెలరేగాయని అన్నారు. రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంలోని నల్లసముద్ర తీరంలో ఉన్న వోల్నా గ్రామంపై ఉక్రెయిన్ డ్రోన్‌లతో విరుచుకుపడిందని క్రాస్నోడార్ ప్రాంతానికి చెందిన కార్యనిర్వాహక ప్రధాన కార్యాలయం టెలిగ్రామ్‌యాప్‌లో పేర్కొంది. నల్లసముద్రంలోని వోల్నా టెర్మినల్ వద్ద ఉన్న నౌకల్లోని సిబ్బందిని సురక్షితంగా ఖాళీ చేయించామని తెలిపింది. డ్రోన్ దాడితో 1,500 చదరపు మీటర్ల వరకు మంటలు వ్యాపించాయని, స్థానిక కాలమానం 2.00 గంటలకు కూడా మంటలు అదుపులోకి రాలేదని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ తరచుగా క్రాస్నోడార్ ప్రాంతంపై విరుచుకుపడుతోందని రష్యా ఆర్మీ తెలిపింది. శుద్ధి కర్మాగారాలు, ఇంధన గిడ్డంగులు, ఓడరేవులు మరియు వైమానిక స్థావరాలను లక్ష్యంగా డ్రోన్లతో దాడి చేస్తోందని పేర్కొంది.నల్లసముద్ర ప్రాంతం రష్యా ఇంధన ఎగుమతులు మరియు సైనిక వ్యూహాలకు ముఖ్యమైన కేంద్రంగా ఉంది. క్రిమియా సరిహద్దులో, దక్షిణ ఉక్రెయిన్‌లోని డ్రోన్ పరిధిలో ఉంది. నల్లసముద్ర ప్రాంతంలోని వోల్నా గ్రామం రష్యాకు కీలకం. ఇది 2014లో ఉక్రెయిన్ నుండి విలీనం

చేయబడిన క్రిమియన్ ద్వీపకల్పానికి ప్రధాన భూభాగాన్ని అనుసంధానిస్తుండటంతో పాటు కెర్చ్ జలసంధిపై ఉన్న క్రిమియన్ వంతెనకు దగ్గరగా కూడా ఉంటుంది.

# రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష

**ఒడిషా ఘటనపై సోషల్ మీడియాలో వైరల్**

భువనేశ్వర్: ప్రభుత్వ ఉద్యోగం కోసం వేలాది మంది అభ్యర్థులు ఎయిర్‌పోర్ట్ రన్‌వైపై నేలపై కూర్చుని పరీక్ష రాశారు. రన్‌వేపై పరీక్షా అని ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఇటీవల ఒడిశాలో జరిగిన ఈ ఘటన సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హోంగార్డు ఉద్యోగం కోసం అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఒడిశా ప్రభుత్వం సంబల్‌పూర్ జిల్లాలోని జమర్‌పాలి రన్‌వేను కేటాయించారు. డెస్కులు, మ్యాట్‌లు వంటి కనీస సౌకర్యాలు లేకుండా 8,000మందికి పైగా అభ్యర్థులు రన్‌వేపై కూర్చుని పరీక్ష రాశారు. అభ్యర్థులను పర్యవేక్షించేందుకు డ్రోన్‌లను వినియోగించడం గమనార్హం.

వివరాల ప్రకారం.. సబల్‌పూర్ జిల్లాలోని 24 పోలీస్‌స్టేషన్‌లలో హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు కనీస అర్హత 5వ తరగతి ఉత్తీర్ణత. కేవలం 187 పోస్టుల కోసం జిల్లా వ్యాప్తంగా 8,000మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఎంబిఎ, ఎంసిఎ, గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు, డిప్లమో, ఐఐటి శిక్షణ పొందిన అభ్యర్థులతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పొందిన వారు కూడా ఉన్నారు. అభ్యర్థులను ఉదయం 6.00గంటలకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. అయితే ఉదయం 9.00 గంటలకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడ్డారు. ఉదయం 10.30గంటలకు ప్రశ్నాపత్రాలను పంపిణీ చేయబడ్డాయి. 50మార్కుల ప్రశ్నాపత్రంలో 20 మార్కులకు పేరా రైటింగ్, 30 మార్కులకు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు ఉన్నాయి.









# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న భారర్ థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.


## ఆనాటి ఘటనలు తలచుకుంటేనే భయమేస్తోంది

నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు
బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది. పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో

# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ఫ్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷-లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు

# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు



నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.
ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.